



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



మహానాడు ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు



కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

కనీవిని ఎరుగని రీతిలో మహానాడు

- 5 లక్షల మందితో భారీ బహిరంగసభ
- ఏర్పాట్లు పరిశీలించిన హోంమంత్రి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రులు
- ఐదురోజుల్లో వేదిక పూర్తి
- మహానాడు నిర్వహణపై కమిటీల ఏర్పాటు
- సీఎం బస చేసే ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

(కడప - ఆంధ్రజ్యోతి): కడపలో జరిగే టీడీపీ మహానాడును కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. జగన్ సొంత జిల్లా కావడంతో మహానాడుపై పార్టీ పూర్తిగా ఫోకస్ పెట్టింది. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడప నగర శివారు పబ్బాపురంలోని 125 ఎకరాల టీచర్స్ లేఅవుట్‌లో ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. మహానాడు తొలి రెండు రోజులు 23 వేల మంది ప్రతినిధుల సభ ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలు, ఐడియాలజీపై, రాయలసీమ అభివృద్ధిపై చర్చ ఉంటుందని పార్టీ నేతలు చెప్పారు. చివరి రోజున 5 లక్షల మందితో భారీ బహిరంగసభ నిర్వహించి సత్తా చాటాలని నడుం కట్టారు. మహానాడును విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు ఆదివారం సాయంత్రం మహానాడు వేదిక వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన కో-ఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. హోంమంత్రి అనితతో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్ధనరెడ్డి, ఎంపీలు కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, ఆర్.మాధవి, వరదరాజులరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, అమర్‌నాధరెడ్డి, నల్లారి కిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాలరెడ్డి, బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర్‌రావు, ప్రభాకర్ చౌదరి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు ఎస్.గోవర్ధనరెడ్డి, బి.హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, బద్వేలు సమన్వయకర్త రితీష్‌కుమార్‌రెడ్డి, జమ్మలమడుగు ఇన్‌చార్జ్ భూపేష్‌రెడ్డి, అడా చైర్మన్ రూపానందరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఆర్టీసీ చైర్మన్ పూలనాగరాజు, ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి తదితర టీడీపీ నాయకులు హాజరయ్యారు.

5 వేల మందితో భద్రత



మహానాడు ప్రాంగణంలో సీఎం బస చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్, జేసీ అదితిసింగ్

మహానాడుకు 5 వేల మంది పోలీసులతో భద్రత కల్పించనున్నారు. పోలీసు బాస్‌లంతా కడపలోనే మకాం వేయనున్నారు. తొలిసారిగా కడపలో తొలిసారి మహానాడు నిర్వహిస్తుండటంత, జగన్ సొంత జిల్లా కావడంతో భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి నుంచి పనులన్నీ ముమ్మరంగా మొదలుకానున్నాయి.

5 లక్షల మందితో బహిరంగసభ

బహిరంగసభను పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కడపకు సమీపంలో ఉన్న రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి 5 లక్షల మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉమ్మడి కడప జిల్లా నుంచి 2.10 లక్షల మందిని జనసమీకరణ చేయాలని టార్గెట్ ఇచ్చారు. ఇందులో కడప, కమలాపురం నుంచి చెరీ 50 వేలు జనసమీకరణ చేయాలని టార్గెట్ ఇచ్చింది. మిగతా నియోజకవర్గాలకు 10 నుంచి 15 వేలు జనసమీకరణ చేయాలని నిర్ణయించారు. జన సమీకరణ కోసం ఇన్‌చార్జ్‌లను నియమించారు. కడపకు అడపాటి రాజా, బీటీ నాయుడు, కమలాపురానికి ఏలూరు సాంబశివరావు, ఉగ్ర నరసింహారెడ్డి, బద్వేలుకు అమరనాధరెడ్డి, మైదుకూరుకు దేవినేని ఉమామహేశ్వర్‌రావు, ప్రొద్దుటూరుకు ప్రభాకర్‌చౌదరి, రాయచోటికి పుల్లారావు, పులివెందులకు ఆంజ నేయులు, రైల్వేకోడూరుకు దీపక్‌రెడ్డి, రాజంపేటకు రామాంజనేయులు, జమ్మలమడుగుకు జయనాగేశ్వరరెడ్డిని నియమించారు. ఇలా 50 నియోజకవర్గాలకు జన సమీకరణ కోసం ఇన్‌చార్జ్‌లను నియమించారు.

ఐదు రోజుల్లో వేదిక పూర్తి

125 ఎకరాల్లో మహానాడు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి ముళ్లపొదలు తొలగించి లెవెల్ చేశారు. అయితే ఈనెల 23వ తేదీ లోపు వేదికను పూర్తి చేయాలని నిర్ణయించారు. నేటి నుంచి రేయింబవళ్లు పనులు చేయనున్నారు. తొలి రెండు రోజుల్లో జరిగే ప్రతినిధుల మీటింగ్‌కు ఒక వేదిక, బహిరంగ సభకు మరో వేదిక నిర్మించనున్నారు. ఇక ఎగ్జిబిషన్, బ్లడ్ డొనేషన్, గ్యాలరీలు ఇలా అన్నింటినీ అందుబాటులోకి తీసుకురానున్నారు. నిర్వహణను రెండు సంస్థలకు అప్పజెప్పారు. అలాగే బహిరంగసభ సమీపంలోనే పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయించడంతో అక్కడ అన్ని ఏర్పాట్లు మొదలుపెట్టారు. సీఎం చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు ఇక్కడే బస చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బస చేసే ప్రాంతాన్ని కలెక్టరు చెరుకూరి శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్, జేసీ అదితిసింగ్‌లు ఆదివారం సాయంత్రం పరిశీలించారు. సీఎం బస చేసే ప్రాంతాల్లో భద్రత, వీఐపీలకు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా గ్రీన్‌ఛానెల్ ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని కలెక్టరు సూచించారు. వీఐపీలు వస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు చూడనున్నారు.

కమిటీలు ఏర్పాటు

మహానాడు ఏర్పాట్లలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు 13 కమిటీలను నియమించారు. కో-ఆర్డినేషన్, స్టేట్ మేనేజ్‌మెంటు, కో-ఆర్డినేషన్ క్యాంపు కమిటీ, ట్రాన్స్‌పోర్టేషన్, పార్కింగ్, ఫుడ్, తొక్కిసలాట లేకుండా జనాభా మానిటరింగ్ కమిటీ, బ్లడ్ డొనేషన్, వలంటీర్, రిజిస్ట్రేషన్, హైజీన్ కమిటీ, అకామిడేషన్, ఫ్లవర్ డెకరేషన్ కమిటీలను నియమించారు. ఈ కమిటీలన్నీ వారికి కేటాయించిన పనులను చూసుకుంటూ పూర్తి చేస్తారు. సభకు వచ్చే ప్రతినిధుల కోసం ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని లాడ్జిలు, ప్రైవేటు ఫంక్షన్‌హాళ్లతో పాటు విద్యాసంస్థలను బుక్ చేశారు.

నెవ్వర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్‌గా నిర్వహిస్తాం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడును ఏ రాజకీయ పార్టీ నిర్వహించని విధంగా నెవ్వర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్‌గా నిర్వహిస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సాయంత్రం కడప నగర శివారులోని మహానాడు వేదిక వద్ద విలేకరులతో మాట్లాడారు. 125 ఎకరాల్లో సువిశాలమైన మైదానం, ఇక్కడే పార్కింగ్‌కు ఎలాంటి సమస్య లేకుండా ఉందని తెలిపారు. మహానాడుకు వచ్చేవారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహానాడు తొలి రెండురోజులు పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్తులో చేయాల్సినవి, రాయలసీమకు జరిగిన అభివృద్ధిపై చర్చిస్తామని, మంత్రి నారాలోకేశ్ రూపొందించిన మై టీడీపీ యాప్‌ను ఆవిష్కరిస్తారని, మూడవ రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి అనిత, మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత, ఎమ్మెల్యేలు చైతన్యరెడ్డి, అమర్‌నాథరెడ్డి, తదితరులు

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

- డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నాగరాజు



కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ శాఖ సిబ్బంది

కడప కలెక్టరేట్, మే 18 (ఆంధ్రజ్యోతి): అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ఐటీఐసర్కిల్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీని డీఎంఅండ్‌హెచ్‌ఓ నాగరాజు ప్రారంభించారు. ఈ ర్యాలీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మేము గుర్తించుకుంటాం, మేము మాట్లాడతాము, మేము నడిపిస్తాము' అనే నినాదంతో ప్రజల్లో మరింత అవగాహన కల్పించేలా ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎయిడ్స్ నియంత్రణ చట్టం-2017ను పక్కాగా అమలు చేస్తుందని, ఈ చట్టం ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, క్షయ నివారణ అధికారి డాక్టర్ సగిలి రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా మే నెల 3వ ఆదివారం అంతర్జాతీయ స్మారక కొవ్వత్తుల దినం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు ఉమామహేశ్వరరావు, శశిభూషణరెడ్డి, మలేరియా అధికారి మనోరమ, జిల్లా సమన్వయకర్త రమేష్‌రెడ్డి, అలీహైదర్, నెట్‌వర్క్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రోగ్రాం కౌన్సిలర్లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కుందూలో జలకళ

- పారుతున్న వంకలు, వాగులు



వర్షం నీటితో కుందూలో జలకళ

రాజుపాలెం, మే 18 (ఆంధ్రజ్యోతి): కుందూలో జలకళ సంతరించుకుంది. శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి రాజుపాలెం వద్ద ఉన్న మడమవంక ఉధృతంగా ప్రవహిస్తోంది. కర్నూలు జిల్లా నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో వర్షాలు పడడంతో ఇటు కుందూకు, జమ్మలమడుగు, పెద్దయుడియం ఏరియాల్లో వర్షం పడడంతో అటు మడమ వంకకు ఉధృతంగా నీరు ప్రవహిస్తోంది. మండలంలో కూడా ఒక మాదిరి వర్షాలు పడడంతో వాతావరణం చల్లబడింది. రైతులు దుక్కులు దున్నేందుకు అనుకూలంగా ఉంది.


నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌సెల్

కడప కలెక్టరేట్, మే 18 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని సభాభవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా గ్రీవెన్స్‌సెల్, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9-30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్, 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు జరుగుతాయని, డయల్ యువర్ 08562-244437కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేయవచ్చన్నారు. ఇప్పటివరకు తమ సమస్యలు పరిష్కారమయ్యాయా? లేదా ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు 1100 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పెద్దిరెడ్డి ఆక్రమిత భూమి స్వాధీనానికి శ్రీకారం?

- నేడు పోలీసు బందోబస్తుతో జీకే పల్లెకు...
- కంచె తొలగించి స్వాధీనం చేసుకోనున్న ప్రభుత్వ భూమి

7



జమ్మలమడుగులో హత్య

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు



మృతుడు చెన్నంశెట్టి మల్లికార్జున

జమ్మలమడుగు, మే 18 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలం ముద్దనూరు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాల పెట్రోలు బంకు సమీపాన ఆదివారం సాయంత్రం చెన్నంశెట్టి మల్లికార్జున (32) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల మేరకు.. హత్యకు గురైన చెన్నంశెట్టి మల్లికార్జున ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందినవాడు. ఈయనకు పదేళ్ల క్రితం నంద్యాల జిల్లా వెలుగోడుకు చెందిన సరోజమ్మతో వివాహం జరిగింది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాగా మృతుడు లారీ క్లీనర్‌గా పనిచేస్తుండేవాడు. ఈయన గతంలో బనగానపల్లె తాలూకా, అవుకు మండలం, పెద్దకొట్టాల గ్రామవాసి కాగా భార్యకు ప్రొద్దుటూరులోని కల్లూరులో పోస్టుమెన్‌గా ఉద్యోగం రావడంతో మూడేళ్ల క్రితం ఇక్కడికి వచ్చారు. ఇదిలా ఉండగా గత రెండు నెలల నుంచి భార్య భర్తలకు మనస్పర్ధలు రావడంతో దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో జమ్మలమడుగులో ముద్దనూరు రోడ్డు వద్ద భార్యభర్తలకు పంచాయితీ చేస్తామని వారికి సంబంధించిన వారు చెప్పడంతో వారు అక్కడికి వెళ్లారు. అక్కడ మాటా మాటా పెరగడంతో మల్లికార్జునపై అతని బావమరిది వినోద్, మరో వ్యక్తి ప్రసాద్‌లు కత్తితో దాడి చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందడంతో వారు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షతగాత్రుడిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబ కలహాలతోనే హత్య జరిగినట్లుగా తెలుస్తోంది. కాగా ఈ ఘటనకు సంబంధించిన వారు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిలో హత్యకు గురైన వ్యక్తిని డీఎస్పీ వెంకటేశ్వరరావు, పోలీసు అధికారులు పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహానాడులోగా ఎస్సీ వర్గీకరణ సరిచేయాలి

- లేదంటే ప్రభుత్వంపై తిరుగుబాటు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వర్‌రావు మాదిగ



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

కడప మారుతీనగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అట్టహాసంగా కడపలో చేపట్టబోయే మహానాడు సభలోగా ఎస్సీ వర్గీకరణ రోస్టరు పాయింట్లలో లోపాలను సరిచేయాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వర్‌రావు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాదిగ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా దాదాపు 22,500 మంది మాదిగ, మాదిగ ఉప కులాలకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగుతుందన్నారు. అయితే అసెంబ్లీలో చట్టం చేసే లోపే లోపాలను సరిదిద్ది మాదిగ, మాలలకు సమన్యాయం జరిగేలా మాలలకు 7శాతం, మాదిగలకు 7శాతం ఉపకులాలకు 1శాతం రోస్టరు పాయింట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై తాను రాష్ట్ర వ్యాప్త జిల్లా పర్యటనలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కాగా ఈ వర్గీకరణ రోస్టరు పాయింట్లను సరిచేయని పక్షంలో జూన్ 5న అమరావతిలో రాష్ట్రస్థాయి మాదిగ సంఘాల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించి భవిష్యత్తు ఉద్యమానికి బాటలు వేసి ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగురవేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ తెలుగు రాష్ట్రాల కార్యదర్శి మునెయ్య, దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు యల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సుబ్బరాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి హరిబాబు, జిల్లా అధ్యక్షుడు తప్పెటశివ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తితో పులకించిన బద్వేలు

- ఉగ్రదాడికి వ్యతిరేకంగా కదిలిన జనం
- ప్రాణాలు తెగించి పోరాడిన సైనికులకు వందనం



తిరంగాయాత్ర నిర్వహిస్తున్న రితేష్‌కుమార్‌రెడ్డి, ఇతర నాయకులు

బద్వేలుటౌన్, మే 18 (ఆంధ్రజ్యోతి): పహల్గాంలో ఉగ్రదాడులకు ప్రతిగా ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో బద్వేలులో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పోరుమామిళ్ల రోడ్డులోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ నుంచి నాలుగు ప్రధాన రహదారుల్లో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, కూటమి నాయకుడు బొజ్జ రోశన్నలు తిరంగయాత్రలో భాగంగా నాలుగు ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. తిరంగయాత్రలో దేశభక్తితో బద్వేలు పులకించింది. జైహింద్.. జైజవాన్ నినాదాలతో బద్వేలు పట్టణమంతా మారుమోగింది. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా బద్వేలు ప్రజలు పాల్గొని తిరంగయాత్ర ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రితేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల నుదుట సిందూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో మన దేశం దీటుగా జవాబు ఇచ్చిందని, ఉగ్రవాదంపై అలుపెరగని పోరాటం చేస్తున్న సైనికులకు వందనం చేస్తున్నామన్నారు. ఉగ్రవాదులను ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా తుదముట్టించేందుకు మన సైనికులు సిద్ధంగా ఉన్నారని, ఆపరేషన్ సిందూర్‌తో శత్రుదేశాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, రవిశంకర్, సుధాకర్‌రెడ్డి, ఎల్‌ఎస్‌పీడ్యాం చైర్మన్ ఈగ రమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, శివయ్యస్వామి, ఆర్‌ఎస్‌ఎస్ రామకోటిరాజు, సూర్య, విజయ్‌కుమార్, అడ్వకేటర్ బ్రహ్మారెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

కసనూరు శివాలయంలో కూలిన ధ్వజ స్తంభం



సింహాద్రిపురం, మే 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కసనూరు గ్రామంలోని ఆదివారం వీచిన ఈదురుగాలులకు శివాలయంలో ధ్వజ కూలిపోయింది. దీంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. మళ్లీ ధ్వజ స్తంభం ప్రతిష్ఠ చేసేంతవరకు గ్రామానికి ఎలాంటి అరిష్టం జరగకుండా భానుకోట నుండి వేద పండితులను పిలిపించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పులివెందుల, మే 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చిన్నకొండారెడ్డి కాలనీలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా ఆదివారం అమ్మవారిక ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. దాదాపు రూ.35లక్షలతో నిర్మించిన గంగమ్మ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా గంగమ్మ జాతర

సీకేదిన్నె, మే 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పెంటలో వెలసిన గంగమ్మ తల్లి జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పిల్లాపాపలు చల్లంగా ఉండాలని, పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అదేవిధంగా కొత్తపేట గంగమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించి బంధుమిత్రులతో విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.

సీపీ బ్రౌన్ నూతన భవనానికి నేడు శంకుస్థాపన

కడప ఎడ్యుకేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): సీపీ బ్రౌన్ నూతన భవన నిర్మాణానికి సోమవారం ఉదయం 10గంటలకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానిక ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత హాజరుకానున్నారు. కడప ఎమ్మెల్యే మాధవి అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు శాసనసభ్యుడు ఆదినారాయణరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్ హాజరవుతారు. ఈ కార్యక్రమానికి వైవీయూ వీసీ అల్లం శ్రీనివాస్‌రావు అధ్యక్షత వహిస్తారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd Kadapa Branch issues the following notice to the general public. My client intend to grant loan to **Smt. Obili Nouzia Parveen W/o Sri Mirza Sameer Baig** residing at D.No: 7/545, Mochampeta, Kadapa City, YSR Kadapa Dist by mortgaging the below schedule mentioned property as security by way of Registered mortgaged. And As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 7 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard, SCHEDULE OF THE PROPERTY: Item No.1, **Sy. No.** : Survey No. 342/1A1, Extent Area (in acres / hec. Sq.Yds./ Sq.ft.) 169.98 Sq. yards. Location (Address) : At present vacant site formerly Tile Vasara delapirated Bearing D.No. 8/583-2, Vide Assessment No. 1013077993 situated in YSR Kadapa District, Kadapa Urban Sub District, Kadapa Municipal Corporation Area, Almaspet area, Bismillah Nagar, Guduru Village Fields and extent of 169.98 Sq. Yards, Ac. 0.03 1/2 Cents. Boundaries : East : Drainage Canal, West : Road, North : Others Land, South : Site of Ramasubbamma

Yours faithfully

SHAIK KHAJA MOHIDDIN

M.A. M.Phil. BL., Advocate & Notary

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసా ఇవ్వాలి

● హెచ్ఐవీ పట్ల అవగాహన కల్పించేందుకు కొవ్వొత్తుల ర్యాలీలు ● ఘనంగా అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవం



పులివెందులలో, వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్/పులివెందుల రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మేమున్నామని భరోసా ఇవ్వాలని నగిరిగుట్ట పట్టణ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యురాలు స్నేహప్రత్యూష తెలిపారు. ఆదివారం ఎయిడ్స్‌తో మరణించిన వారి ఆత్మకు శాంతి కోసం.. అలాగే హెచ్ఐవీతో పోరాడుతూ జీవిస్తున్న వారికి భరోసాగా అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నుండి పులివెందుల ఐసీటీసీ విభాగం, సీడీఎస్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ స్నేహ ప్రత్యూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాధితో జీవిస్తున్న వారి జీవన ప్రమాణాన్ని పెంచేందుకు కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఐసీటీసీ, ఎస్‌టీఐ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, ఖాదర్‌వలి, డీపీయం సుబ్బారెడ్డి, సీడీఎస్ మేనేజరు వలి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ పట్ల అవగాహన కల్పించేందుకే..

వేంపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ఉద్దేశమని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద క్యాండిల్ లైట్ మౌన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీతో ఎంతోమంది ప్రాణాలు, జీవితాలు కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం, హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సహాయం చేయడానికి ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ డాక్టర్ ప్రిస్కిల, డాక్టర్ పృథ్వీకుమార్‌రెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పతాక స్థాయికి టీడీపీ కక్ష సాధింపులు

● మేయర్ సురేష్ బాబు



కూల్చిన నిర్మాణాలను పరిశీలిస్తున్న మేయర్, కార్పొరేటర్లు

కడప ఎర్రముక్కపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): నగరంలో టీడీపీ కక్ష సాధింపు చర్యలు పతాక స్థాయికి చేరాయని మేయర్ సురేష్‌బాబు ఆగ్రహించారు. ఆదివారం నగరంలోని మున్సిపల్ గ్రౌండ్ సమీపంలో అక్రమ కట్టడాల పేరుతో తొలగించిన నిర్మాణాలను కార్పొరేటర్లు, వైసీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రెస్‌మీట్ పెట్టి జైచంద్రారెడ్డి తనకు అనుకూలంగా మాట్లాడాడనే ఆక్రోషంతో ఈ నిర్మాణాలను, వాటితో పాటు అమాయకుల నిర్మాణాలను కూడా కూల్చివేయడం దారుణమన్నారు. రోడ్డుకి అడ్డుగా లేకపోయినా ఇలా చేయడం ముమ్మాటికి కక్షసాధింపు మాత్రమేనన్నారు. ఎన్నడూ లేని విధంగా ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

కడప ఎడ్యుకేషన్, మే 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో, విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆలిండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023లో అప్పటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులపై దృష్టిపెట్టి అందుకు అనుగుణంగా ఉద్యోగాల భర్తీ చేపట్టిందన్నారు. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని, అందువల్ల నిరుద్యోగులైన విద్యావంతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, రమేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మహిళలపై దాడులను అరికట్టండి'



మంత్రులను కలిసిన మాలిన్ బీ

కడప ఎర్రముక్కపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని హోంమంత్రి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితలను టీడీపీ మైనార్టీ విభాగం మహిళా అధ్యక్షురాలు మాలినిబీ కోరారు. కడపలో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మహానాడు ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన మంత్రులను ఆదివారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా మహిళల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని సూచించారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు.

భారత్ శక్తిసామర్థ్యాలకు నిదర్శనం 'ఆపరేషన్ సిందూర్'

● సింహాద్రిపురంలో విజయోత్సవ ర్యాలీ



సింహాద్రిపురంలో సిందూర్ విజయ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సింహాద్రిపురం, మే 18 (ఆంధ్రజ్యోతి): భారత సైనికుల వీరత్వానికి, మనదేశ శక్తిసామర్థ్యాలకు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయ ర్యాలీ సింహాద్రిపురంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. జైజవాన్ జైకిసాన్ నినాదాలతో పురవీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా సింహాద్రిపురం బస్టాండు సర్కిల్‌లో మాట్లాడుతూ దేశ సైనికుల సాహసాలకు, త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరణించిన మురళీనాయక్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు అమర్‌నాథరెడ్డి, భానుప్రకాష్, రిటైర్డ్ ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

మహానాడు విజయవంతానికి అందరూ కృషి చేయాలి

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత



పులివెందుల నాయకులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

పులివెందుల, మే 18 (ఆంధ్రజ్యోతి): కడపలో జరగబోయే టీడీపీ మహానాడు పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అనంతపురం నుంచి కడపకు వస్తున్న మంత్రి పులివెందుల టీడీపీ కార్యాలయంలో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా మంత్రికి టీబీహెచ్ఎల్సీ చైర్మన్ జోగిరెడ్డి, లింగాల మండల నాయకుడు విశ్వనాథరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్‌బాష మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో నాయకులతో కాసేపు ముచ్చటించారు. పులివెందుల నుంచి పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

చక్రాయపేట మండల నీటి సమస్యను పరిష్కరించండి

● మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బీటెక్ రవి



పులివెందుల, మే 18 (ఆంధ్రజ్యోత): నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి విన్నవించారు. కడపలో నిర్వహించే మహానాడు ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడును ఆదివారం బీటెక్ రవి కలిశారు. చక్రాయపేట టీడీపీ ఇన్‌చార్జి మహేశ్వరరెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డితో కలిసి సమస్యను విన్నవించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

కడప మారుతీనగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనార్టీలను అణచివేసే ధోరణితో రాజ్యాంగానికి విరుద్ధంగా చేసిన వక్ఫ్ సవరణ చట్టానికి రద్దు చేయాలని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. ఈ మేరకు ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాదాస్పద వక్ఫ్‌బోర్డులో ముస్లిమేతరులను నియమించడం సరైంది కాదన్నారు. ఒక మతానికి సంబంధించిన బోర్డులో ఇతర మతాలకు సంబంధించిన వారిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకుని ముస్లిం మనోభావాలు గౌరవించాలని, లేనిపక్షంలో పోరు కొనసాగిస్తామని హెచ్చరించారు. ముస్లిం మైనార్టీ నాయకులు నజీర్ అహ్మద్, ఆలీఖాన్, ప్రజాసంఘాల నాయకులు ఓబయ్య, ప్రసాద్, దేవర శ్రీక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భారంగా మినీ గోకులాలు

● ఇప్పటివరకు బిల్లులు చెల్లించని వైనం ● ఆందోళనలో పాడి రైతులు

పెండ్లిమర్రి, మే 18 (ఆంధ్రజ్యోతి): రైతులకు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం కూడా ఎంతో ఉపయోగం. పాడి పరిశ్రమ వల్ల కుటుంబ పోషణతో పాటు పొలాలకు పశువుల పేడ ఎరువుగా ఉపయోగ పడుతుంది. దీంతో ప్రభుత్వం పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు రైతులకు గోకులాలు, మినీ గోకులాలు ఏర్పాటు చేసుకునేందుకు నిధులు కేటాయిస్తోంది. గత టీడీపీ పాలనలో గోకులాలు కట్టిన రైతులు బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడ్డారు. ఆ బిల్లులను ఇప్పుడు ప్రభుత్వం చెల్లించింది. మరలా మండలానికి 24 మినీ గోకులాలు మంజూరయ్యాయి. అందులో 21 నిర్మాణాలు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా పాడి రైతులకు భరోసా కల్పిస్తూ ఉపాధి హామీ నిధుల ద్వారా రెండు, నాలుగు, ఆరు గోవులు లేదా గేదెలను సంరక్షించే విధంగా గోకులాల నిర్మాణానికి నిధులను కేటాయించంది. ఐతే ఇప్పటి వరకే రైతులకు ఒక్క రూపాయ కూడా చెల్లించలేదు. మెదట నిర్మాణాలు చేసేటప్పుడు దశల వారిగా బిల్లులు చెల్లిస్తామని చెప్పిన అధికారులు నిర్మాణాలు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా నేటికీ బిల్లులు చెల్లించక పోవడంతో పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు నాయకులు స్పందించి ఆర్థిక భారం నుంచి విముక్తి కల్పించాలని పాడి రైతులు కోరుతున్నారు.

ఇసుకపల్లె వద్ద నిర్మించిన మినీ గోకులం



వైభవంగా యల్లమ్మ తల్లి జాతర



ప్రత్యేక అలంకరణలో యల్లమ్మ తల్లి

చెన్నూరు, మే 18 (ఆంధ్రజ్యోతి): గ్రామదేవత యల్లమ్మ తల్లి జాతరను ఆదివారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే తరలివచ్చిన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అలాగే జంతు బలులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, పూజలు, ఆలంకరణలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా జనసంద్రమైంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రాత్రి 10గంటల వరకు ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. జాతర సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం స్థానిక బ్రాహ్మణవీధి నుండి పోతులరాజు ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఊరేగింపు పొడవునా యువత చిన్నా పెద్ద తేడా లేకుండా వృద్ధులు సైతం కర్రసాము విన్యాసాలు చేశారు. ముస్లిం యువత, పెద్దలు సైతం జాతరలో పాల్గొని విన్యాసాలు చేశారు. యల్లమ్మ జాతర ఎంతో ప్రశాంతంగా జరగడంలో స్థానిక సీఐ కృష్ణారెడ్డి పాత్ర ఎంతో ఉందని మండల ప్రజలు ప్రశంసించారు. కడప డీటీసీ డీఎస్పీ షేక్ అబ్దుల్‌కరీం ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, ముగ్గురు ఎస్ఐలు, 150 మంది పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



జాతరలో కర్రసాముచేస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో వరాల సుంకులమ్మ తిరునాళ్లు



పూజలందుకుంటున్న వరాల సుంకులమ్మ తల్లి

కమలాపురం రూరల్, మే 18(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీ పరిధిలోని పడమటివీధి సమీపంలో చెరువుకట్ట మీద వెలసిన వరాల సుంకులమ్మ తల్లి పదో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మూడురోజులుగా వేద పండితులు అమ్మవారికి వివిధ పూజలు, హోమాలు చేశారు. నగర పరిధిలో చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారిని అలంకరించి ప్రత్యేక వాహ నంలో ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం రాష్ట్రస్థాయి సీనియర్ కేటగిరి వృషభ రాజముల బండలాగుడు పోటీలు నిర్వహించి గెలు పొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు అందించారు.



బండలాగుతున్న వృషభరాజములు

ప్రారంభానికి నోచుకోని వారపు సంత గదులు

చక్రాయపేట, మే 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చక్రాయపేటలో ప్రతి ఆదివారం వారపుసంత జరుగుతుంది. అది ప్రస్తుతం వెంకటేశ్వర, రాచరాయ దేవస్థానాల ఎదురుగా నిర్వహిస్తున్నారు. శాశ్వత భవనం కావాలనే ఉద్దేశంతో అప్పట్లో పాడా నిధులతో దాదాపు రూ.44లక్షలు ఖర్చుపెట్టి వారపుసంత గదులను నిర్మించారు. గదుల నిర్మాణాలు పూర్తి చేసి దాదాపు సంవత్సరం అవుతున్నా ఇప్పటి వరకు కూడా ప్రారంభం కాలేదు. ప్రస్తుతం దేవాలయం ఎదురుగా సంత నిర్వహిస్తున్నారు. వర్షం వస్తే ఆ నీరంతా సంత ప్రదేశంలో చేరతాయని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రైతులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వారపుసంత గదులను ప్రారంభించాలని కోరుతున్నారు.



చక్రాయపేటలో ప్రారంభానికి నోచుకోని వారపు సంత గదులు

పదును వర్షం.. రైతుల హర్షం

● అరటి, చీనీ తోటలకు ఊరట

వీరపునాయునిపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం రాత్రి కురిసిన పదును వర్షంతో ఎండు దశలో ఉన్న చీనీ పంటలకు ప్రాణం పోసినట్లయింది. ఒకపక్క ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు, మరోపక్క ఎండుతున్న చీనీ పంటలకు ఈ వర్షం కొంతమేర ఊరట లభించిందని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్ సాగు చేసుకునేందుకు సమాయత్తం అవుతున్న కొంతమంది రైతులు భూములను దుక్కులు చేశారు.

లింగాలలో పదును వర్షం

లింగాల, మే 18 (ఆంధ్రజ్యోతి): లింగాల మండల వ్యాప్తంగా శనివారం రాత్రి 20.2మి.మీ. పదును వర్షం కురిసింది. దీంతో అరటి, చీనీ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎండలు పెరిగిపోవడం, ఉక్కపోతతో కొత్తగా అరటి సాగు చేపట్టిన తోటలలో మొక్కలు పసుపు వర్ణంలోకి మారి పెరుగుదల నిలిచిపోయింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు పదునుపాటి వర్షం కురవడం, వాతావరణం చల్లగా మారడం ఎంతో ఊరట కలిగిస్తోంది.

25న మూల పుస్తక పరిచయ సభ

కడప కల్చరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఈనెల 25వ తేదీన ఆదివారం ఉదయం నగరంలోని చిన్నచౌకు పరిధిలో ఉన్న సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ఉపాధ్యాయనగర్‌లో ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి రచించిన రామాయణ, భారత, భాగవతాల్లో కొన్ని పాత్రలు, పాత్రల తాలుకా పుస్తక పరిచయ సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తెలిపారు. ముఖ్యఅతిథిగా డీఆర్వో ఎం.విశ్వేశ్వరనాయుడు, సభాధ్యక్షులుగా లక్ష్మీబాబు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాబురెడ్డి, అలాగే పుస్తక పరిచయకర్తగా జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జీవీ సాయిప్రసాద్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రచయితలు, కవులు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కడప - C.O.: 99854 04960 పులివెందుల - S.R.: 95812 61647 D.C.M.: 99854 11184

పెద్దిరెడ్డి ఆక్రమిత భూమి స్వాధీనానికి శ్రీకారం?

- నేడు పోలీసు బందోబస్తుతో బీకే పల్లెకు...
- కంచె తొలగించి స్వాధీనం చేసుకోనున్న ప్రభుత్వ భూమి

మదనపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ కబంధ హస్తాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో వ్యూహరచన చేయగా సోమవారం స్వాధీనానికి ముందుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఇప్పటికే తహసీల్దార్ ధనంజయులు, మండల సర్వేయర్ రెడ్డిశేఖర్‌బాబులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. ఇందులో భాగంగా వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు ఉదయం 6 గంటలకే అందుబాటులో ఉండాలని సూచించారు. మదనపల్లె చుట్టూ పెద్దిరెడ్డి కుటుంబమే కాదు..వారి అనుచరులు ప్రభుత్వ, ప్రైవేటు భూములను పెద్ద ఎత్తున ఆక్రమించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో పేదలు, రైతులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి నయానో, భయానో స్వాధీనం చేసుకున్న ఉదంతాలు చాలానే ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీరి అధీనంలోని భూములను స్వాధీనం చేసుకోవడం కానీ, ఆక్రమిత భూమిలోకి ప్రవేశించిన దాఖలాలు లేవు. అయితే మొదటిసారిగా మదనపల్లె శివారు ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన బీకే పల్లె రెవెన్యూ గ్రామం-552లోకి ప్రవేశించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మూహూర్తం నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. వారం రోజులుగా వ్యూహరచన చేయగా రెండురోజుల క్రితం కలెక్టరేట్‌లో డేట్‌ఫిక్స్ చేసినట్లు తెలిసింది. ఆది నుంచీ వివాదాలకు కేంద్రంగా మారిన బి.కె.పల్లె సర్వేనంబర్-552లో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భార్య స్వర్ణలత పేరున భూములు రిజిస్ట్రేషన్ చేశారు. అయితే రికార్డుల పరంగా వచ్చిన భూమి ఎంత? ఆ భూమి చుట్టూ ఆక్రమించిన భూమి ఎంత? అనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు. ఆ నెంబర్‌పై సర్వే చేసి తేల్చాలని మండల సర్వేయర్‌కు చెబుతున్నారు. అయితే ఆయన రోవర్ రిపేరు వచ్చిందని, సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని చెబుతూ వచ్చినట్లు తెలిసింది. దీనిపై కలెక్టర్ దృష్టి సారించడంతో సోమవారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమిత భూమిని గుర్తించి, ఆ భూమి చుట్టూ వేసిన కంచెను తొలగించి ప్రభుత్వ భూమికి ట్రెంచి కొట్టాలని ఆదేశించారు. ఇందుకు ఓ అధికారి భయపడుతూ అటు, ఇటుగా చెప్పడంతో పోలీసు బందో


మదనపల్లె బైపాస్‌రోడ్డు నుంచి బీకేపల్లె ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రోడ్డు.. దానిపక్కనే ఉన్న చెక్‌డ్యాం, వర్షపునీటి కాలువ (ఫైల్‌ఫొటో)

బస్తు ఉంటుందని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. అయితే తాను సర్వే వరకే పరిమితం అవుతానని, ఆక్రమణలు తొలగించడం, స్వాధీనం చేసుకోవడం మీరే చూసుకోవాలనే ప్రతిపాదన పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అందుకు ఓకే చెప్పడంతో పోలీసు బందోబస్తుతో పాటు వీర్వోలు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఉదయం 6 గంటలకే బైపాస్ రోడ్డులోని బి.కె.పల్లెలోని ఆక్రమిత స్థలానికి చేరుకోవాలని సూచించినట్లు తెలిసింది. అయితే కలెక్టర్ చెప్పినట్లు తహసీల్దార్, సర్వేయర్, సిబ్బంది ఆక్రమిత ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ముందుకొస్తారా? లేక వాయిదా వేసి తప్పించుకుంటారా? అన్నది సోమవారం తేలనుంది. ఇక్కడి భూమిని మాజీ సైనికుడి కుటుంబం నుంచి కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. 20 ఏళ్లుగా వివాదంలో ఉన్న ఈ భూమిని పెద్దిరెడ్డి కుటుంబం అధికార బలంతో హస్తగతం చేసుకుంది. దీంతో పాటు అక్కడి భూమిలో నిర్మించిన చెక్‌డ్యాంను ధ్వంసం చేసి నామరూపాలు లేకుండా పూడ్చేశారు. అలాగే బి.కె.పల్లె పైభాగం నుంచి వర్షపునీటి కాలువను కబ్జా చేశారు. చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. అప్పట్లో దీనిపై ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించినా అప్పటి వైసీపీ ప్రభుత్వంలోని అధికారులు ఆ భూమి దరిదాపులకు కూడా వెళ్లలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రావడంతో పెద్దిరెడ్డి అక్రమాలు, ఆక్రమణలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అలాగే ఉమ్మడి


భూమి చదును చేసిన తర్వాత అదృశ్యమైన చెక్‌డ్యాం, కాలువ


ప్రభుత్వ భూమితో పాటు ఫెన్సింగ్ వేసిన వివాదాస్పద భూమి

చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూములను పెద్దఎత్తున ఆక్రమించినట్లు గుర్తించిన ప్రభుత్వం పెద్దిరెడ్డిపై కేసులు నమోదు చేయాలని స్వయానా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పెద్దిరెడ్డి, వారి అనుచరులు ఆక్రమిత సామ్రాజ్యాల స్వాధీనంలో భాగంగా ప్రభుత్వం దృష్టి సారించినట్లు చర్చ జరుగుతోంది. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో? ఎలా ముందుకెళ్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

డీఈఓ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య

కడప ఎడ్యుకేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ సంఘా ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఈనెల 21వ తేదీ జరగబోయే జిల్లావిద్యాశాఖ అధికారి కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టెం చెన్నయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగరం ఆపస్ కార్యాలయంలో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల అసం బద్ధంగా జారీ చేసిన 19,20,21 జీఓలను రద్దుచేయాలని, ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియంను కూడా అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:20గా ఉన్నత పాఠశాలలో 1:30గా ఉంచాలనే తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పుల రామాంజనేయప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చిన 17 సమ స్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోగుల వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ గత 30వారాలుగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాల నేతలను సమావేశపరిచి అభిప్రాయాలు తీసుకొని ఒక దాన్ని కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఉపాధ్యాయ సంఘా లు పోరాటం చేసి విద్యావ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్య దర్శి కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐక్యవేదిక ధర్నాకు ఆర్జేయూపీ మద్దతు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాసులు

కడప ఎడ్యుకేషన్, మే 18 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర విద్యాశాఖ అవలంబిస్తున్న అసంబద్ధ విధానాలపై ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన డీఈఓ ఆఫీసు ముట్టడి కార్యక్రమానికి రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరషత్ తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షరీఫ్‌లు తెలిపారు. ఆదివారం భుజంగరావు టీచర్స్ భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక దఫాలుగా ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజ్ఞప్తులు సూచనలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు విద్యారంగ తిరోగమనం దిశగా చర్యలు తీసుకుంటూ, ఉపాధ్యాయులను అయోమయంలోకి నెట్టడం సబబు కాదన్నారు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల పోస్టులను కుదించి, సర్‌ప్లస్ పోస్టులు సృష్టించారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం, అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు గుడిబండ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సహాధ్యక్షులు రెడ్డన్న, రాముడు, కామేష్ తదతరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి


గణేశ్ మృతదేహం

చెన్నూరు, మే 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్రంపాడుకు చెందిన పత్తూరు గణేశ్ (26) అనే వ్యక్తి ఆదివారం మధ్యాహ్నం విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. గణేశ్ కడప నగరంలో పెయింటు పనిచేస్తూ జీవించేవాడు. ఇతనికి ఏడాదిన్నర క్రితం అంజు అనే యువతితో వివాహమైంది. ప్రస్తుతం ఆమె ఐదు నెలల గర్భవతి. ఆదివారం మధ్యాహ్నం తండ్రి, బావతో కలిసి స్థానిక పెన్నానదిలో చేపలు పట్టేందుకు వెళుతుండగా దారి మధ్యలో రెండు రోజుల క్రితం వీచిన గాలివానకు వేలాడుతున్న విద్యుత్‌వైర్లు తగలడంతో షాక్‌కు గురై పడిపోయాడు. వెంటనే అతని తండ్రి, బావలు వైర్లను పక్కకు తప్పించి వైద్యుడికి సమాచారం ఇవ్వగా అతను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

భారీ వర్షానికి మిద్దె కూలి ఇద్దరికి తీవ్ర గాయాలు


గజ్జెలవారిపల్లెలో భారీ వర్షాలకు కూలిన మిద్దె

పెద్దతిప్పసముద్రం మే 18 (ఆంధ్రజ్యోతి): పీటీఎం మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రాతి మిద్దె కూలడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు... తుమ్మరకుంట గ్రామం గజ్జెలవారిపల్లెకు చెందిన తోపల శంకర తోపల నేత్రావతి దంపతులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగించేవారు. శనివారం యధావిధిగా రాత్రి బోజనం చేసి తమ ఇంటిలో నిద్రిస్తుండగా రాత్రి సమయంలో కురిసిన భారీ వర్షానికి ఇంటి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో మిద్దె లోపల నిద్రిస్తున్న తోపుల శంకర భార్య నేత్రావతి, కుమారుడు హరీష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి బండల కింద పడిపోయిన నేత్రావతి, హరీష్‌లను మదనపల్లెలోనే ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.

చెట్టు కూలి వసతి గృహం ప్రహరీ నేలమట్టం


కూలిపోయిన బీసీ మహిళల వసతి గృహం ప్రహరీ

సిద్దవటం, మే 18 (ఆంధ్రజ్యోతి): సిద్దవటంలో శనివారం పెనుగాలుల బీభత్సంతో బీసీ మహిళా విద్యార్థినుల వసతి గృహంపై చెట్టు విరిగి పడడంతో ప్రహరీ గోడ పూర్తిగా దెబ్బతినడంతో ఆ ప్రాంతాన్ని ఆదివారం బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దెబ్బతిన్న ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపడతామనితెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హాస్టల్ వార్డెన్ లక్ష్మీదేవి, అటెండర్ అమల, వాచ్‌మెన్ పెంచలమ్మ పాల్గొన్నారు.

26 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

సుండుపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): సుండుపల్లె ఎంకేఆర్ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేశ్‌నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ.50 వేలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 23వ తేదీ లోపు తమ టీం ఎంట్రీలను 9963368120, 9381145683 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు.

అంగరంగ వైభవంగా గర్నిమిట్ట తిరునాళ్లు




ప్రత్యేక అలంకరణలో యల్లమ్మ అమ్మవారు, అమ్మవారికి బోనాలు, పొంగళ్లు తీసుకెళుతున్న మహిళలు

పీలేరు, మే 18 (ఆంధ్రజ్యోతి): కేవీపల్లె మండలం గర్నిమిట్టలోని యల్లమ్మ తల్లి తిరుణాళ్ల ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. తిరుణాల సందర్భంగా అమ్మవారికి ఆదివారం ఉదయం ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం చింతమాకులపల్లెకు చెందిన వనం రాజశేఖర నాయుని కుటుంబసభ్యులు అమ్మవారికి తొలి బోనం సమర్పించి తిరుణాలను ప్రారంభించారు. నాయునివారి పూజ అనంతరం ఆలయంలో భక్తుల సందడి ప్రారంభమైంది. కేవీపల్లె మండలంతో పాటు పీలేరు, సుండుపల్లె, కలికిరి, కలకడ మండలాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు, పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా కేవీపల్లె, గర్నిమిట్ట పరిసర ప్రాంతాల్లోని ప్రతి గ్రామంలోనూ పండుగ వాతావరణం నెలకొంది. విద్య, ఉద్యోగ, వ్యాపార అవసరాల కోసం బయటి ప్రాంతాల్లో ఉన్న చాలా మంది తిరుణాల కోసం స్వస్థలాలకు చేరుకుని కుటుంబసభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కలకడ ఇన్‌చార్జ్ సీఐ ప్రసాద్‌బాబు పర్యవేక్షణలో కేవీపల్లె ఎస్ఐ చిన్నరెడ్డయ్య నేతృత్వంలో 60 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు గుడి వెంకటరమణ, గుడి శ్రీనివాసులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

సూర్యప్రభ వాహనంపై నారాపురం వేంకటేశ్వరస్వామి


జమ్మలమడుగు పురవీధుల్లో శ్రీవారి ఊరేగింపు

జమ్మలమడుగు, మే 18 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులో నారాపురం వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తుల కోలాటం మధ్య అంగరంగ వైభవంగా ఊరేగింపు చేశారు. అనంతరం స్నపన తిరుమంజనం, అన్నమాచార్య కీర్తనలు నిర్వహించారు. రాత్రి చంద్రప్రభ వాహనంలో శ్రీవారు దర్శనమిచ్చారు. కాగా, బ్రహ్మోత్సవాలలో భాగంగా జమ్మలమడుగు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (వీఆర్ మైదానం)లో ఆదివారం ఒంగోలు జాతి ఎడ్ల జాతీయస్థాయి బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం జూనియర్ కేటగిరి విభాగంలో పోటీలు నిర్వహించగా 13 జతల ఎద్దులు పాల్గొన్నాయని.. సోమవారం సీనియర్ కేటగిరి విభాగంలో పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఆదినారాయణరెడ్డి

మునిబాబుకు డాక్టరేట్



వైస్ చాన్సలర్ హెచ్.సుదర్శన్‌రావు చేతులమీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న మునిబాబు


పులివెందుల రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముమ్మెల మునిబాబు జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్‌రావు చేతులమీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. మునిబాబు వీడియో ట్రాన్స్‌మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ వైర్‌లెస్ నెట్‌వర్క్‌లో పరిశోధనలు చేశారు. జేఎన్టీయూ అనంతపూర్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ చెన్నారెడ్డి, కర్నూలు జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ప్రవీణ్ శ్యామల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల పీహెచ్‌డీ పూర్తి చేశారు. శనివారం అనంతపురం జేఎన్టీయూలో జరిగిన 14వ స్నాతకోత్సవం కార్యక్రమంలో వైస్ చాన్సలర్ చేతులమీదుగా పట్టా అందుకున్నారు.

నేటి నుంచి హనుమజ్జయంతి

చక్రాయపేట, మే 18 (ఆంధ్రజ్యోతి): రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రంలో 19 నుంచి 22వ తేదీ వరకు హనుమజ్జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు అకురార్పణ, అనుజ్ఞ, విశ్వక్సేన ఆరాధన తదితర కార్యక్రమాలతో ప్రారంభమవుతా యన్నారు. 20, 21, 22 తేదీలలో ఉత్సవ పూజలు, హోమాలు ఉంటాయన్నారు. చివరి రోజు 22వ తేదీ ఉదయం 9గంటల నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు.

మెగా డీఎస్సీ ప్రశ్నార్థకం...తులసిరెడ్డి

వేంపల్లె, మే 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో 16347 ఉపాధ్యాయ పోస్టుల మెగా డీఎస్సీ ప్రశ్నార్థకమైందని ఏపీసీసీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విచారం వెలిబుచ్చారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలని మూడు రకాల పాఠశాలలు ఉండేవన్నారు. అందరికి సౌకర్యంగా, సౌలభ్యంగా ఉండేవన్నారు. వైసీపీ పాలనలో శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, ఫౌండేషన్+, ప్రీ హైస్కూల్, హైస్కూల్, హైస్కూల్+ అని ఆరు రకాల స్కూళ్లు పెట్టి అయోమయం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యను తొమ్మిది రకాలుగా విభజించి చీలికలు పేలికలుగా చేసిందన్నారు. హైస్కూళ్లలో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని 1:40 బదులు, 1:53 చేసిన ఫలితంగా 6428 మంది ఉపాధ్యాయులు మిగులుగా తేలారన్నారు. ఈ నేపథ్యంలో 16347 ఉపాధ్యాయ పోస్టుల మెగా డీఎస్సీ ప్రశ్నార్థకమైందన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలన్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి మూడుశాతం అదనపు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు.



10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-233418

UTI MUTUAL FUND
ప్రతినెల రూ.18,000 6 అద్భుత పథకాలు 60నెలలు @ Nearly రూ. 16,70,000 To రూ.17,80,000! పథకాల ROM OD కొరకు 98660 99827, 95152 88917
Ajc-233991

CHANGE OF NAME
I, BILLA NARASHIMHA PRASAD (old name) S/o. BILLA SUBBA NARASAIAH, D.No:6/364-1, Shankarapuram, Chinna Chowk, Kadapa, AP. Here by declare that i have changed my Name as BILLA NARASIMHA PRASAD (New Name) . I further declare that both names are one and same person
AJC-000

బోర్ పాయింట్ చూడబడును
జై గురుదత్త, కె.వి.రమణ, M.Sc., (Geologist) భూగర్భజల పరిశోధన, బోర్ పాయింట్ చూడబడును. సెల్ నెంబర్ : 63023 28007
Ajc-233881

CHANGE OF NAME
VANUMU SREENU (old name) S/o. VANAM RAMANNA, R/o. D D.NO.45/150411, T R NAGAR, KADAPA, KADAPA Y.S.R DISTRICT, ANDHRA PRADESH, INDIA - 516001. Do hereby change my name to VANAM SREENIVASULU (New Name), Hence forth then now I may be called as VANAM SREENIVASULU
AJC-233417

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237552

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

వైభవంగా కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ

ఖాజీపేట, మే 18 (ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని నాగసానిపల్లెలో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఆదివారం మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులు కలిసికట్టుగా సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఆలయం నిర్మించడం సంతోషకరమన్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, టీడీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, దుంపలగట్టు రవి, నంద్యాల సుబ్బయ్య, కేకే బ్రదర్స్, పల్లె గంగాధర్, సుధాకర్, గురుప్రసాద్, శ్రీను, సూర్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

ఇటుకులపాడులో శివ పార్వతుల గ్రామోత్సవం



గ్రామంలో ఊరేగుతున్న శివ పార్వతులు ఇతర ఉత్సవ విగ్రహాలు

కాశినాయన మే18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటుకులపాడులో నూతనంగా నిర్మించిన శ్రీముచుకుందేశ్వర జ్ఞాన ప్రసూనాంబ దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన ఆదివారం శివపార్వతుల ఉత్సవ మూర్తులను ట్రాక్టర్‌పై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చేపట్టిన కుంకుమ పూజలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

నేడు బండలాగుడు పోటీలు

నూతన శివాలయం ప్రతిష్ఠలో భాగంగా మూడవరోజైన సోమవారం ఇటుకులపాడులో శిపార్వతుల పతిష్ఠ , కల్యాణం సాయంత్రం బండలాగుడు పోటీలు ఉంటాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో విజేతలకు మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ. 70వేలు, మూడవ బహుమతి రూ.50 వేలు, నాల్గవ బహుమతి రూ.30వేలు, 5వ బహుమతి రూ.20వేలు, 6వ బహుమతి రూ.10వేలు ఉంటాయన్నారు.

ట్రాన్స్ కో ఏఈగా శ్రీనివాసులు



ముద్దనూరు మే18(ఆంధ్ర జ్యోతి):మండల ట్రాన్స్‌కో ఏఈ గా ఆదివారం శ్రీనివాసులరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనంతపురం జిల్లా నుంచి బదిలీపై ముద్దనూరు మండల ట్రాన్స్‌కో ఏఈ గా వచ్చారు.ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరాజా వర్మ బదిలీ పై జమ్మలడుగు డీఈ కార్యాలయంకు వెళ్లారు.

భారతదేశం సత్తాచాటింది

- భవిష్యత్‌లో మనజోలికి రాకుండా పాక్‌కు సరైన గుణపాఠం
- దేశం కోసం మనందరం ఏకం కావాలి
- తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



జమ్మలమడుగులో తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి, తదితరులు

జమ్మలమడుగు, మే 18 (ఆంధ్రజ్యోతి): భారత్, పాకిస్థాన్ యుద్ధంలో ప్రధాని మోదీ, మన సైన్యం సత్తాచాటారని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మన జోలికి రాకుండా ఉండాలంటే భారతదేశంలో అన్ని మతాలవారు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం సందర్భంగా ఆదివారం జమ్మలమడుగు పట్టణంలో 'మేము భారతసాయుధ బలగాలకు అండగా ఉంటాం' అంటూ మూడు రంగుల జెండా పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండులోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత సైన్యం సిందూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులపై దాడి చేసి భారత్ సత్తా చాటామన్నారు. హిందువులు, ముస్లింలు, జైనులు, క్రిస్టియన్లు, సిక్కులు అన్ని వర్గాల ప్రజలు కలిసి ఐకమత్యంగా ఉండాలన్నారు. యుద్ధంలో మన జవాన్లు ఆరు మందితో పాటు మన ప్రాంత తెలుగువాసి మురళీనాయక్ వీర సైన్యానికి జోహార్లు తెలుపుతున్నామన్నారు. జమ్మలమడుగులో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ర్యాలీ నిర్వహించామన్నారు. టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టి నిర్ణయం తీసుకుని పాకిస్థాన్‌పై సిందూర్ పేరుతో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పిందన్నారు. జనసేన నియోజకవర్గ నేత నాగార్జున మాట్లాడుతూ భారత్ అంటే ఏంటో ఇప్పటికే పాకిస్థాన్‌కు తెలిసిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణారెడ్డి, సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, గోనా పురుషోత్తంరెడ్డి, బానా శివ రామలింగారెడ్డి, రాజారెడ్డి, సంతోష్, కమిషనర్ వెంకటరామిరెడ్డి, పోలీసు అధికారులు డాక్టర్ ఎంఎల్ నారాయణరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, డాక్టర్ హరికృష్ణ, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

భారీ వర్షం.. వీధులు జలమయం



జమ్మలమడుగు, మే 18 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పట్టణంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు వీధులు జలమయమయ్యాయి. కాగా వర్షంతో శ్రీ నారాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 7.30 గంటల నుంచి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పీఆర్ మైదానం)లో బండలాగుడు పోటీలకు తీవ్ర అసౌకర్యంగా కలిగింది. దీంతో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, నవనీశ్వరరెడ్డి తదితరులు ఆ ప్రాంతంలో మట్టి చల్లించి ఏర్పాట్లు సిద్ధం చేశారు. అయినా కొన్నిచోట్ల వర్షపునీరు నిలిచి ఇబ్బందులు కలిగాయి.

ఎర్రగుంట్లలో: ఎర్రగుంట్లలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఎర్రగుంట్ల నగరపంచాయతీలోని పలువీధులు జలమయమై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. వర్షపునీటితో వీధుల్లో నడవాలంటేనే పాదాచారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మోకాటిలోతు వర్షం నీటితో వృద్ధులు, చిన్నారులు వీధుల్లోకి వెళ్లాలంటే నరకప్రాయంగా ఉండింది. అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో వర్షపు నీరు వెళ్లేందుకు శాశ్వత పరిష్కారంగా డ్రైన్లు నిర్మించాలని కోరుతున్నారు. కాగా ఎర్రగుంట్లలో గత నాలుగు రోజులగా వర్షం కురుస్తోంది. 17వ తేదీన 23.4 ఎంఎంల వర్షపాతం నమోదు అయ్యింది. మేనెలలో కురవాల్సిన సగటు వర్షపాతం 27ఎంఎంలు మాత్రమే. అయితే ఈ సంవత్సరం అంతకంటే రెట్టింపు వర్షం కురిసింది. గత 20రోజులు తీవ్ర వేసవితాపానికి ప్రజలు గురయ్యారు. అయితే నాలుగురోజులుగా కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. వేసవి దుక్కులు దున్ను కునేందుకు ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు పేర్కొంటున్నారు.

కొండాపురంలో: మండలంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి రైతుల్లోను, ప్రజల్లోను హర్షం వ్యక్తం అవుతోంది. మండలంలో 32.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వర్షంతో మండలంలో పలుచోట్ల వాగులు, వంకలు పొర్లి ప్రవహించాయి. పలుచోట్ల రోడ్లన్నీ జలమయ్యమయ్యాయి. వాగులు, వంకల ద్వారా గండికోట ప్రాజెక్టులోకి వర్షపు నీరు వచ్చి చేరినట్లు అధికారులు తెలిపారు. సరైన సమయంలో వర్షం కురియడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అటు వేసవితాపంతో అల్లడుతున్న జనానికి వర్షం వల్ల ఉపశమనం లభించిదని చెప్పవచ్చు.

దువ్వూరులో: దువ్వూరులో శనివారం రాత్రి వర్షం పడింది. మూడు రోజులుగా వర్షాలు పడుతుండడంతో రైతులు ఆనందపడుతున్నారు. పంట ఆర బెట్టుకున్న కొందరు రైతులు మాత్రం డీలా పడుతున్నారు. ఈ ప్రాంతంలో 26.4 మి.మీ. వర్షపాతం నమోదు అయింది. కొన్ని గ్రామాల పరిధిలో రోడ్ల వెంట వర్షపునీరు నిలిచి ప్రజలకు ఇబ్బంది ఏర్పడింది.

చాపాడులో: మండలంలో రెండు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. బలమైన గాలులు వీచడంతో కొన్ని చోట్ల కరెంటు తీగెలు తెగి కిందపడ్డాయి. లక్ష్మిపేట గ్రామంలో రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి ఇంటిపైన రెండవ అంతస్థుపై పిడుగు పడడంతో కొద్దిభాగం బండ చప్పట దెబ్బతిన్నట్లు గ్రామస్థులు తెలిపారు. వర్షం రావడం, చల్లని వాతావరణం ఏర్పడడంతో ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది.

ఘర్షణలో ఒకరికి గాయాలు

జమ్మలమడుగు, మే 18 (ఆంధ్రజ్యోతి): గొరిగెనూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం షామియానా వద్ద గొంగటి సంతోష్‌రెడ్డి, రామమునిరెడ్డి అనే ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అందులో రామమునిరెడ్డి సంతోష్‌రెడ్డిపై ఇనుప చువ్వతో తలపై దాడి చేశాడు. గాయపడిన సంతోష్‌రెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో దూడలు మృతి

చాపాడు, మే 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చాపాడు జాతీయ రహదారి పక్కన కరెంటు తీగెలు తగులుకుని ఆదివారం రెండు దూడలు మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఉదయం మేతకోసం పొలంలోకి వెళ్లగా ఆ తీగెలు తగులుకుని మృతిచెందాయి.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల, మే 18 (ఆంధ్రజ్యోతి): దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హ్యూమన్‌రైట్స్ కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు పేర్కొన్నారు. చంద్రగిరిలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థిపై అగ్ర కులస్తుడు హింసించడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు

- రెండు విడతల్లో 90 శాతం పుస్తకాలు, యూనిఫాం సరఫరా

ప్రొద్దుటూరు టౌన్, మే 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉచిత పాఠ్యపుస్తకాలు మండలానికి చేరాయి. ప్రొద్దుటూరు మండలంలో 110 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 65,985 పుస్తకాల కోసం మండల విద్యాశాఖాధికారిణి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మొదటి విడతలో 42,045 పాఠ్య పుస్తకాలు సరఫరా కాగా రెండవ విడత 17,734 పుస్తకాలు సరఫరా అయ్యాయి. మొత్తం 59,779 పుస్తకాలు సరఫరా అయ్యాయి. మరో 6,210 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉంది. మండలంలో 13,386 మంది విద్యార్థులకు మూడు జతల యూనిఫాం వస్త్రాన్ని ప్రభుత్వం సరఫరా చేసింది. మిగిలిన పాఠ్యపుస్తకాలు త్వరలో సరఫరా అవుతాయని ఎంఈవోలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ముద్దనూరుమే18(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని రాజులగురువాయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, మాధవరెడ్డి,సుబ్బారావు, వెంకటరమణమ్మ,రామమునిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకున్నారు.

రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

ప్రొద్దుటూరు టౌన్, మే 18 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో న్యాయవాదుల పాత్ర కీలకమైందని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర సభ్యుడు పచ్చ కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం జేవీవీ కార్యాలయంలో ప్రాజెక్టు అభ్యర్థులకు జేవీవీ ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు రాజ్యాంగమే అత్యున్నతమైందని, రాజ్యాంగం ద్వారా సమాన అవకాశాలు కల్పించారన్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, సునీతారాజశేఖర్, పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రొద్దుటూరు రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, పట్టణంలోని శ్రీశ్రీ హోలిస్టిక్ ఆస్పత్రి సంయుక్తంగా ఈ క్యాంప్‌ను చేపట్టగా సుమారు 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

కొవ్వొత్తులతో నివాళి

ప్రొద్దుటూరు రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధితో చనిపోయినవారిని గుర్తు చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవం సందర్భంగా కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌటపల్లె గ్రామ సర్కిల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





అభివృద్ధి పనులు నెలరోజుల్లో పూర్తి చేయాలి



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్

దువ్వూరు/ఖాజీపేట, మే 18 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు నెలరోజుల్లో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. దువ్వూరు మండల పరిధిలోని మూడు గ్రామాల అబివృద్ధి పనుల్లో ఆదివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద క్రిష్ణంపల్లె, దువ్వూరు, గుడిపాడు గ్రామాల్లో శ్మశాన వాటికల్లో సౌకర్యాల కల్పన నిమిత్తం ఒక్కో గ్రామానికి రూ.20 లక్షలు చొప్పున నిధులు మంజూరు కాగా పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం సి.బయనపల్లెలో జరుగుతున్న జాతరలో పాల్గొన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టీడీపీ నాయకులు రాంబాబు, అందె శ్రీనివాసులు, తాహీర్‌హుస్సేన్, జెర్రి నాగరాజు, సునీల్, నాగేశ్వరరావు, సత్యం పాల్గొన్నారు. ఖాజీపేట మండల పరిధిలోని ముత్తలూరుపాడు శ్మశాన వాటిక అబివృద్ధి పనులకు సర్పంచ్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద అయిదు మండాల పరిధిలో అయిదు శ్మశాన వాటికలు ఎంపిక చేసి అభివృద్ధి చేస్తామని, ఒక్కో శ్మశాన వాటికకు రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జనసేన మండల అధ్యక్షుడు జి.భరత్, టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, నాయకులు పుల్లయ్యనాయుడు, ప్రతాప్‌రెడ్డి, నంద్యాలం సుబ్బయ్య, నాగశివారెడ్డి, శంకర్‌రెడ్డి, హబీబ్, భాస్కర్‌రెడ్డి, తుట్టే రాము, అయ్యవారు, వెంకటరమణ, నరసింహులు, సుంకు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు గోపవరం పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక

ప్రొద్దుటూరు , మే 18 (ఆంధ్రజ్యోతి) : గోపవరం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికను సోమవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం పరిధిలోని 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు లో వుంటుందని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన తెలిపారు. గోపవరం పంచాయతీ పరిసరాల్లో నలుగురికి మించి గుమికూడకూడదన్నారు. అంతేకాకుండా ఉదయం 7 గంటల నుంచి ఎన్నిక ప్రక్రియ పూర్తి అయ్యే వరకు చుట్టు పక్కన దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. ఉప సర్పంచ్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

గొంటువారిపల్లెలో వైభవంగా పోలేరమ్మ జాతర



గొంటువారిపల్లెలో పోలేరమ్మకు బోనాలు సమర్పిస్తున్న మహిళలు

కాశినాయన మే18(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొంటువారిపల్లె గ్రామంలో ఆదివారం పోలేరమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా మహిళలు బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకొని బంధు మిత్రులకు విందులు పెట్టారు. ఈ జాతరలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త రితేష్‌రెడ్డి,మాచర్ల మాజీ ఎమ్మెల్యే వైసీపీ నేత పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, కడప జడ్పీ ఛైర్మన్ రామగోవిందరెడ్డి , వైసీపీ బద్వేల్ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు బసిరెడ్డి వెంకటరెడ్డి, రామసుబ్బారెడ్డి, కె.దుగ్గిరెడ్డి, బాదుల్లా, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి,హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతరలో పాల్గొన్న రితీష్‌కుమార్‌రెడ్డి

బద్వేలు రూరల్‌లో: మండల పరిధిలోని గొడుగునూరు గ్రామంలో ఆదివారం పోలేరమ్మ జాతరను వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా మాజీ ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి ఆహ్వానం మేరకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రితీష్‌రెడ్డి పోలేరమ్మ గుడికి వెళ్లి పూజలు నిర్వహించి అనంతరం ప్రతాప్‌రెడ్డి ఇంట విందుకు హాజరయ్యారు. జాతరను పురస్కరించుకుని గ్రామం బంధువులు, స్నేహితులతో విందు కోలాహలంగా మారింది. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ పార్థసారథి, బిజివేముల చంద్రశేఖర్‌రెడ్డి, జహంగీర్‌బాషా, మిత్తికాయల రామణయాదవ్, నిమ్మకాయల గోపాల్‌రెడ్డి, టీడీపీ రూరల్ అధ్యక్షులు బసిరెడ్డిరవికుమార్‌రెడ్డి, గోపవరం మండల వైస్ ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశ సైనికుల్లా జనసేన కార్యకర్తలు పనిచేయాలి



జనసేన పార్టీక్రియాశీల సభ్యత్వం వారికి కిట్లు ఇస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు , మే 18 (ఆంధ్రజ్యోతి) : దేశ సైనికుల్లా ప్రజల కోసం జనసేన కార్యకర్తలు పనిచేయాలని జనసేన పార్టీ నేతలు మాదాసు మురళీ అక్కిదాసరి రామారావులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సభ్యత్వం నమోదు చేసిన వారికి కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ జనసేన పార్టీ కార్యాలయంనుంచి వచ్చిన నాయకులు కిట్లను అందజేశారు. జనసేన పార్టీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కార్యకర్తలు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మంచాల సంజీవ్, రామాజీ ప్రసాద్, బాబ్జి, సుంకర మురళీ, భాష, మధు, రాము ,కేశవలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



ప్రొద్దుటూరు టౌన్, మే 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక గౌరమ్మ కట్టవీధికి చెందిన కొవ్వూరు సూర్యనారాయణరెడ్డి తన భార్య మనోజమ్మ 4వ వర్థంతిని పురష్కరించుకుని అన్నదానం చేశారు. ఆదివారం వాసవీ వృద్ధాశ్రమం వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు, అమ్మానాన్న మదర్‌థెరీస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం పుణ్యకార్యమని, పేదలకు అన్నదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సూర్యనారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్రీ హోల్డ్ అక్రమాలపై సమగ్ర విచారణ చేయండి

జమ్మలమడుగు, మే 18 (ఆంధ్రజ్యోతి): ఫ్రీ హోల్డ్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి సంబందిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మలమడుగులోని ఎన్జీవో హోంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిషేధిత జాబితాలోని భూములను ఫ్రీహోల్డ్‌లో ఉంచి అక్రమాలకు పాల్పడిన జిల్లాకు చెందిన సంబందించి 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బాధితుల సమస్యలు పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్తాం

పోరుమామిళ్ల, మే 18 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో దళితుల భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకునేలా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు అన్నారు. బద్వేలు ప్రాంతంలో బడాబాబులు దళితుల స్థలాలు, వ్యవసాయ పొలాలు ఆక్రమించుకుంటున్నారని, రైతులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకుని వచ్చారని వాటన్నింటిని ఆమె దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అలాగే ఎమ్మెల్యే ఆది, జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లివారి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.

నేడు టీడీపీ నియోజకవర్గ మహానాడు

మైదుకూరు రూరల్ ,మే 18(ఆంధ్రజ్యోతి) : మైదుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ మైదుకూరు నియోజకవర్గ మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ వ్యక్తిగత కార్యదర్శి ఆది ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సమావేశం ఉదయం 9గంటల 30 నిమిషాలకు ప్రారంభమౌతుందని కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల కన్వీనర్‌లు, క్లస్టర్లు, యూనిట్ ఇన్‌చార్జులు, మండల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.